నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
శనివారం 26 ఏప్రిల్ 2025 - పేజీలు 8





# పిడుగురాళ్ళలో...
# రేషన్ డాన్..!!



- పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం "తెదేపా. త్రినేత్రుల" డేగ కళ్ళు..!
- ఏమిటా ధైర్యం..?
- వేల క్వింటాళ్ల సబ్సిడీ బియ్యం అమ్ముకుంటున్నా చర్యలేవి?
- సమాంతర సివిల్ సప్లై వ్యవస్థను నడుపుతున్న ఘనుడు
- గతంలో కేసులు ఉన్నా చర్యలేవి

3 లో








ఏమిటా ధైర్యం.. అతని వెనుక ఎవరి హస్తం ఉంది.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొంతమంది అధికార తెదేపా ద్వితీయ శ్రేణి నాయకులమని చెప్పుకుంటూ గురజాల నియోజకవర్గంలోని. పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచ వరం , గురజాలలో అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్నారు. ముఖ్యంగా పిడుగురాళ్ల, మాచవరం, దాచేపల్లి మండలాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు త్రినేత్రులుగా మారి ఈ వ్యాపారానికి బియ్యం వేసి గురజాల నియోజకవర్గ ప్రతిష్ట దెబ్బతీస్తున్నారు. ఈ మూడు మండలాల్లో భారీగా బియ్యం సేకరించడం, పేదల బియ్యాన్ని వక్రమార్గంలో నకరికల్లు మండల కేంద్రానికి చ చేరవేసి అక్కడి నుంచి వాహనాల్లో దూర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు.ఒక ప్రక్క తెదేపాదినేత నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం చేసే మాఫీ పై ఉక్కు పాదం మోపుతామని చెబుతున్నప్పటికీ మూడు పూలు, ఆరు కాయలుగా సాగిస్తున్నారు. ఈ మాఫియా పై పాదం మోపుతామని ప్రభుత్వాధినేతలను గట్టిగా చెబుతున్నా ఎవరిని చూసుకొని ఈ ముగ్గురు నేతలు బియ్యం దందా సాగిస్తున్నారో అర్థం కావటం లేదు.

- పిడుగురాళ్ల, మేజర్ న్యూస్

### నియోజకవర్గాల విజన్
## యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

**అధికారులు ఆదేశించిన కలెక్టర్ - యాక్షన్ ప్లాన్ ఉద్యోగులకు శిక్షణ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్వర్ణాంధ్ర ఏ 2047కు అనుగుణంగా జిల్లాలో నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్రణాళికలను నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్రణాళికను సిద్ధం చేయడంపై గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ఉద్యోగులకు (సీవీఏపీ ఎస్) నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ




మిగతా 3వ పేజీలో





## మినరల్స్ లేని మినరల్ వాటర్ ప్లాంట్స్

- మనం తాగేది మినరల్ వాటరేనా?
- కనీస ప్రమాణాలు లేకుండా వాటర్ ప్లాంట్లు
- సంవత్సరాల తరబడి ఫిల్టర్లు మార్చని వైనం
- మొక్కుబడిగానే తనిఖీలు
- గతంలో మినరల్ వాటర్ తాగి పిడుగురాళ్లలో నలుగురు మృతి చెందిన ఘటన
- కనిపించని అధికారుల పర్యవేక్షణ

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మనిషి మనుగడకు ప్రధాన ఆధార నీరు. తిండి లేకుండా అయినా జీవించగల మనిషి నీరు లేకుండా జీవించటం కష్టం. అలాంటి మంచినీరు లేకపోతే మానవాళి మనుగడే లేదు. మారుతున్న కాలక్రమంలో పెరిగిపోతున్న జనాభా వల్ల మంచినీరు కొరత రోజురోజుకూ పెరిగిపోతోంది. ముఖ్యంగా

మిగతా 3వ పేజీలో

## రోజురోజుకీ పెరుగుతున్న కూటమి ప్రభుత్వ అరాచకాలు

**వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**



వినుకొండ మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వంలో రోజురోజుకీ అరాచకాలు పెరుగుతున్నాయని మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి బదులుగా దాడులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాయడం జరుగుతోందని ఆరోపించారు. వినుకొండ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులపై జరిగిన దాడులను వివరించారు. శావల్యాపురం మండలం గంటవారిపాలెంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ సానుభూతిపరుడి షాపును జెసిబి ద్వారా ధ్వంసం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. సమస్య కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, పోలీసులు చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలపై దాడులకు తెగబడ్డ ముఠా ప్రవర్తనను తీవ్రంగా ఖండించిన ఆయన, ఈ తరహా ఘటనలు సభ్యసమాజానికి తలదించుకునేలా చేస్తున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే ఈ అరాచకాలను ఆపి, ప్రజల కోసం అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని కోరారు.

## పెహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడికి నిరసన



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణ అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ మేస్త్రి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎండి ఉస్మాన్ మాట్లాడుతూ.. దేశసమగ్ర తను దెబ్బతీయటానికి అమాయక ప్రజలపై ఉగ్రవాదులు దాడి చేయటాన్ని పిరికి బంద చర్యగా అభివర్ణించారు. తీవ్రవాదులు ఏ దేశం వారైనా, ఎక్కడివారైనా, ఎంతటి వారైనా, ఏ మతం వారైనా వెంటనే దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. ఉగ్రవాదులకు ఊతమిస్తున్న ఏ దేశం వారైనా సరే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. మతతత్వ ఉగ్రవాదుల చర్యల వల్ల దేశం కోసం స్వతంత్ర సంగ్రామం లో ప్రాణాలు అర్పించిన ముస్లిం సోదరుల సేవకు చెదలు పడుతున్నది. అమాయక ప్రజల ప్రాణాలను తీయమని ఏ గ్రంథం చెప్పలేదు. ముందు మన మందరం భారతీయులం ఆ తర్వాతే మతం. ఇప్పటికైనా ఉగ్రవాదులు దుశ్చర్యలు ఆపాలని, దేశంలో శాంతి నెలకొలపాలని ఆకాంక్షించారు. ఈ నిరసన కార్యక్రమంలో తబ్లిక్ జమాత్ అమీర్ షేక్, జైలాబ్దిన్, సుభాని, మైనార్టీ నాయకులు ఎండి గఫార్, అంజుమన్ కమిటీ సెక్రటరీ షేక్ మస్తాన్ వలి, ట్రెజరర్ పఠాన్ మాభు, జమాతే ఇస్లాం హిందూ నాయకులు అబ్దుల్ కరీం, మౌలానా సూఫీ రెహమాన్, జానీ, సయ్యద్ బాషా, లతీఫ్, యూత్ నాయకులు ఎండి రషీద్, ఎండి సిద్ధిక్, జాకీర్, ముఫ్తీ అబ్దుల్ ఖాదర్, హాఫీజ్ ఖాదర్, మీరావలి, జానీ భాష, జమాల్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులు వినాశకారులు : ముఫ్తీ మౌలనా షార్ఫుధిన్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఇస్లాంలో అన్యాయంగా ఒకరిని చంపితే సమస్త మానవాళి ను చంపినట్టే అని ఎవరైతే ఇస్లాం పేరుతో ఇటువంటి ఉగ్రదాడులు చేస్తున్నారో వారు అసలు ముస్లిం లే కాదని ఖురాన్ చదివితే వారు మరొకరిని చంపారని ముఫ్తీ మౌలానా షపుద్దీన్ అన్నారు.. శుక్రవారం ముస్లిం యూత్ పిడుగురాళ్ల వెల్ఫేర్ అసోసియేషన్ పిడుగురాళ్ల పిలుపు మేరకు పల్గహం దాడిలో మృతి చెందిన భారతీయ సోదరులకు సంతాపంగా నల్ల రిబ్బన్ లు , నల్ల జండా లతో నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ముజీబ్ మాట్లాడుతూ పల్గహం లో జరిగిన దాడి ఒక పిరికి పందల చర్య అని తద్వారా దేశంలో హిందూ ముస్లిం ల మధ్య గొడవలు రేపాలని చూస్తున్నారని, ఇక్కడ హిందూ ముస్లింలు సహోదరులు లా కలిసి మెలిసి ఉంటారని వీరి ఐక్యత ను దెబ్బ తీయలేరు అని అన్నారు. అనంతరం మృతి చెందిన వారి కోసం దువా చేశారు. ఈ కార్యక్రమంలో సూఫీ మస్జిద్ ముతవల్లి షేక్ రజాక్, షేక్ షరీఫ్, షేక్ మున్నా, సయ్యద్ ఆరిఫ్, గోల్డ్ సైదా, తాజుద్దీన్, నన్నే సా, ఖాసీం, సుభాని, నాగుర్, రజాక్ ,ఇమ్రాన్ , మరియు జమాత్ సభ్యులు పాల్గొన్నారు..

# ప్రతి అర్జీకి పరిష్కారం.. ప్రజాదర్బార్‌తో ప్రజలకు మరింత చేరువయ్యాం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



- గత ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డుల్లో కోత
- వీటిపైనే అధికంగా అర్జీలు
- అన్నింటికీ పరిష్కారం చూపుతామన్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే అవకాశం ప్రజాదర్బార్ ద్వారా కలిగిందని, ఇది తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి వారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించే విధంగా పని చేస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని, పెద్ద ఇల్లు ఉందని, ఇలా ఏవేవో కుంటిసాకులు చెప్పి పింఛన్లు, రేషన్ కార్డులకు ఎగనామం పెట్టారని తెలిపారు. దీంతో ప్రజాదర్బార్ లో ఎక్కువ శాతం పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్ పెంచితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచామని తెలిపారు. రాష్ట్రంలో అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే కడుపు నిండా ఆహారం పెట్టే గొప్ప పథకానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. మూడు నెలల్లో మంచి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టబోతున్నారని అన్నారు. ప్రజలు స్థానిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని, వీటిని ఎప్పటికప్పుడు నాయకులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీకి సమాధానం చెప్పాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డేగల ప్రభాకర్, ఇన్చార్జి మేయర్ సజీలా, కార్పొరేటర్ పోతురాజు సమత, డివిజన్ అధ్యక్షులు జీజ, కొత్తూరు వెంకట్, ఆళ్ల నాని, రాంబాబు, పద్మావతి, బాజీ మాస్టర్, పోతురాజు చంద్ర, కొనకళ్ళ సత్యం, వేదాంతం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తాం : ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




- జమ్మూ కాశ్మీర్లో దాడీ పిరికిపంద చర్య
- ఉగ్రవాద చర్యలు నిరసిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ
- హాజరైన టీడీపీ నాయకులు పెమ్మసాని రవి, కోవెలమూడి నాని

తుపాకుల మోతలతో భారతావనిని భయపెట్టలేరని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాద దాడిని నిరసిస్తూ ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి హిమనీ సెంటర్ వరకు కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెమ్మసాని రవి, కోవెలమూడి నాని, మేయర్ సజీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ వంటి పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు మారణకాండను ప్రపంచం మొత్తం ఖండిస్తోందని తెలిపారు. ఇది కేవలం పిరికిపంద చర్య అని ఆయన దుయ్యబట్టారు. మతతత్వ ఉగ్రవాదాన్ని ఎన్నటికీ సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాద వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు భారతదేశం నడుము కట్టిందని, ఉగ్రవాదుల చర్యలకు దీటుగా బదులిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం నశించాలి శాంతి పరిఠవెల్లి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో రక్తమోడిన ఫ్లెక్సీ వివాదం

- పల్నాడు జిల్లాలో రక్తమోడిన ఫ్లెక్సీ వివాదం
- గుండ్లపాడులో వ్యక్తిపై దాడి..!
- వేట కొడవళ్లతో దాడి చేసిన వైనం.!
- దాడికి గురైన వ్యక్తి కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలు..!
- పరారీలో దుండగులు.!!



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో ఫ్లెక్సీ వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో శుక్రవారం ఘోర ఘటన చోటు చేసుకుంది. శ్రీను అనే వ్యక్తిపై వేట కొడవళ్లతో దుండగులు దాడి చేసిన ఘటన గ్రామంలో కలకలం రేపుతోంది. సమాచారం ప్రకారం, గతంలో ఫ్లెక్సీ ఏర్పాటు విషయంలో శ్రీను వర్గం , మరో వర్గం మధ్య వివాదం నెలకొన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం ఒక శు భకార్యానికి హాజరైన శ్రీను తిరిగి ఇంటికి వస్తుండగా, ఒంటరిగా ఉండడం గమనించి, ఎదురుదాడికి దిగిన దుండగులు వేట కొడవళ్లతో అతనిపై విరుచుకుపడ్డారు. ఈ దాడిలో శ్రీను తీవ్రంగా గాయపడగా, వెంటనే స్థానికులు అతన్ని ఆసుపత్రికి తరలించారు. అతని కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలైనట్టు సమాచారం. ఘటన అనంతరం దాడిలో పాల్గొన్న నిందితులు పరారీలో ఉన్నారు. గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొనగా, పోలీసుల శాంతిభద్రతల కాపాడడంలో నిమగ్నమయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. భద్రత పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గుంటూరు ఈస్ట్ రోల్ మోడల్ : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఒక యజ్ఞంలా పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరులోని ఆరో వార్డు రైలు పేటలో రూ.36 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గుంటూరు పట్టణం రోల్ మోడల్ గా మారుతోందని తెలిపారు. ఏ వీధికెళ్లినా అభివృద్ధి పనులు కనిపిస్తున్నాయని, ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని చెప్పారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోనే 50 శాతానికిపైగా రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణాలు చేపట్టామని, మిగిలిన వాటినీ త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. మురుగు రోడ్లపై ప్రవహించేదని, రోడ్లు గుంతలుగా మారి అధ్వానంగా ఉండేవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో %ూ్రాజ×ణజ% చైర్మన్ డేగల ప్రభాకర్, ఇన్చార్జి మేయర్ సజీల, కార్పొరేటర్ పోతుల సమత, డివిజన్ అధ్యక్షులు, జీజ, పోతురాజు చంద్ర, బాజీ మాస్టర్, గంట కిరణ్, ఫిరోజ్, సుభాని, వంగర ఏడుకొండలు, మస్తాన్ రెడ్డి, ఏసమ్మ, బాబు,వలి, పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు కొవ్వొత్తులతో సంతాపం తెలిపిన వాసవి క్లబ్ సభ్యులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై తీవ్రవాదులు జరిపిన దాడిలో మరణించిన పౌరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వాసవి క్లబ్స్ వినుకొండ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని శివయ్య స్తూపం వద్ద గల గూగుల్ మెన్స్ వేర్ దగ్గర నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు కాసుల వెంకట రవీంద్ర మాట్లాడుతూ తీవ్రవాదులు పర్యాటకులపై జరిపిన దాడిని భారతీయ పౌరునిగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా శివయ్య స్తూపం సెంటర్లో మానవహారంగా ఏర్పడి మృతి చెందిన వారికి మౌనం పాటించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఖజ్జాయం విజయలక్ష్మి జిల్లా వైస్ గవర్నర్ గజవల్లి నాగ పవన్ కుమార్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జివిఎల్ నాగేశ్వరరావు డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ మండవ వెంకట కిరణ్ కుమార్ జోన్ చైర్మన్ చిలంకూరి వెంకట కోటేశ్వరరావు వనితా క్లబ్ అధ్యక్షురాలు గుడిపాటి శేష పద్మజ మరియు వాసవి క్లబ్ వనిత క్లబ్ యూత్ క్లబ్ సభ్యులు పట్టణ ప్రముఖులు వాసవియన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిడుగురాళ్లలో రేషన్ డాన్..!





**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్**

పిడుగురాళ్ల మండలంలోని పిడుగురాళ్ల, జానపాడు, పందిటి వారి పాలెం, చిన్న అగ్రహారం పెద్ద అగ్రహారం, జూలకల్లు, గుత్తికొండ, పాత గణేష్ ని పాడు, కోనంకి, బ్రాహ్మణపల్లి కామేపల్లి అయ్యప్ప నగర్ కొత్త ఎల్లంపల్లి చెన్నాయపాలెం, కరాలపాడు, తుమ్మలచెరువు,, వీరాపురం. గ్రామాల్లో ఉన్న రేషన్ డీలర్ల నుంచి పెద్ద మొత్తంలో బియ్యాన్ని అధికార పార్టీకి చెందిన ఒక తెలుగుదేశంలో ఓ నేత కొనుగోలు చేసి దూర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. కొంతమంది సివిల్ సప్లై అధికారులు ఇతనికి సహకరిస్తున్నట్లు సమాచారం. ఈ నాయకుడు పిడుగురాళ్లలో ఒక రైస్ మిల్లును అద్దెకు తీసుకొని దానిలో రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ విధానంలో పాలిష్ పెట్టించి వాటిని ఏగుమతి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం స్థానికంగా ఉండే రెవెన్యూ, పౌరసరఫరాల డిటి, పోలీసులు, వీఆర్వోలకు తెలుసని పలువురు చెబుతున్నారు. దీనికి తోడు దాచేపల్లి, మాచవరం మండలాల్లో ఉన్న మరో ఇద్దరు నాయకులు ఆయా మండలాల్లో సేకరించిన బియ్యాన్ని ఇతనికే విక్రయిస్తున్నారు. కొంతమంది పిడుగురాళ్ల మండలంలోని డీలర్లు రేషన్ బియ్యాన్ని కార్డుదారులకు పంచకుండా నేరుగా ఈ అక్రమార్కుడి గోడౌన్ కు బియ్యం పంపించి సబ్మిట్ చేసుకున్నట్లు కూడా తెలిసింది. ఇలా సేకరించిన బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపాయలు దోచేస్తున్నారు. అదేమంటే ఏమాత్రం సంబంధం లేని స్థానిక ఎమ్మెల్యే పేరు యదేచ్ఛగా వాడుకుంటున్నారు. అక్రమ బియ్యం వ్యాపారం పై ఎవరైనా ప్రశ్నిస్తే దుర్భాషలా డుతున్నారు. తిడుతున్నారు.. దాడి చేస్తామని బెదిరిస్తున్నారు. వైసీపీ నేతలకన్నా తెదేపా నేతల ముసుగులో వీళ్ళు చేస్తున్న దందాకి అడ్డు అదుపు లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పది నెలల కాలంలో వందలాది టన్నుల రేషన్ బియ్యాన్ని వక్రమార్గంలో పక్కకు తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వ్యక్తి సొంతూరు.. గురజాల మండలం కాగా.. చేసే వ్యాపారం పిడుగురాళ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో తో పాటు .. సమీపంలోని దాచేపల్లి, మాచవరం, గురజాల, తదితర ప్రాంతాల్లో తమ అక్రమ రేషన్ బియ్యం వ్యాపారాన్ని పెద్ద ఎత్తున విస్తరించుకుంటూ, పెట్టుకుంటున్నాడు.. ఈ ముగ్గురు "త్రినేత్రలు రేషన్ డీలర్లను "శాసిస్తున్నాడు. పోలీస్ అధికారులు, విజిలెన్స్, పౌరసరఫరాల అధికారులు అండదండ లతో కూటమి ప్రభుత్వంలోని అధికార పార్టీ నేతనని చెప్పుకుంటూ తన అక్రమ సామ్రాజ్యాన్ని. విస్తరింప చేస్తున్నాడు. ఒక ప్రక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేషన్ మాఫియా నిర్వహిస్తే

- పౌరసరఫరాల మంత్రి వీళ్ళపై ఏం చర్య తీసుకుంటారు?
- ఇతని వెనుక ఎవరి హస్తముంది?
- విలేకరులు, పౌరసరఫరాల, పోలీస్ అధికారులకూ బెదిరింపులా?
- గురజాల నియోజకవర్గానికి మాయని మచ్చ తెస్తున్న ముగ్గురు తెదేపా ఘనులు
- పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరంలో చెలరేగుతున్న రేషన్ మాఫియా

రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని చెబుతున్నా తనకు ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని. ప్రచారం చేసుకుంటూ కూటమి ప్రభుత్వానికి, గురజాల నియోజక వర్గానికి, అవినీతి మచ్చ తెస్తున్నాడు. ఈ మధ్యకాలంలో లోని దాదాపు పది వేల క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని వక్రమార్క తరలించి సొమ్ము చేసుకున్న ఘనుడు పిడుగురాళ్ల కు చెందిన వ్యక్తి కావటం ఈ వ్యక్తికి పిడుగురాళ్లలో కొంతమంది వార్డు అధికార పార్టీ వార్డు కౌన్సిలర్లు, మాచవరం, దాచేపల్లి , గురజాలకు చెందిన కొంతమంది నేతల అండ దండలు ఉన్నట్లు తెలిసింది. గుంటూరులో నివాసం ఉంటూ గురజాలలో నియోజకవర్గంలో అక్రమ రేషన్ దందా నడుపుతున్నారు. పిడుగురాళ్లలో ఒక రేషన్ మిల్లును అద్దెకు తీసుకొని రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసి గురజాల నియోజకవర్గం ఇల్లలు దాటించి విక్రయించి కోట్లాది రూపాయల సొమ్ము చేసుకుంటున్నారు. చోటా నాయకుడుగా ఉన్న ఇతని ' త్రినేత్రాలు." నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయి. ఎమ్మెల్యే స్పందించి ఇలాంటి వ్యక్తులు అదుపు చేయకపోతే ఈ నియోజకవర్గాన్ని ఘోరంగా తయారు చేసే పాపాల భైరవులుగా మారతారనటంలో ఎలాంటి సందేహం లేదు..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తోంది. అందులో భాగంగా ఇంటింటికీ రైస్ పంపిణీ చేస్తోంది. పేద వాడి పొట్ట నింపాలనే మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఈ రేషన్ అందిస్తుంటే.. వైసిపి నేతలకు ఏమాత్రం తీసిపోని విధంగా కూటమి నేతలు కూడా ఇదే విధంగా వ్యవహరిస్తున్నారు. కొందరు అధికారులు కూడా వీరితో కలిసి చేతి వాటం చూపిస్తున్నారు. ఏదో బస్తా.. అరబస్తా మోసం చేస్తున్నారు అంటే కాదు.. వారి ఆశ అయితే రేషన్ బియ్యాన్ని సరిహద్దులు దాటించేస్తోంది. అది అతి తెలివిగా.. బియ్యాన్ని తరలించేస్తున్నారు. ఈ దందా గురించి పూర్తిగా తెలిస్తే షాక్ అవుతారు. పిడుగురాళ్ల సమీపం లో గల ఓ రైస్ మిల్లులో రేషన్ బియ్యాన్నిఅక్రమంగా కొనుగోలు చేసి....పాలిష్ పట్టి తరువాత సన్న బియ్యంగా మార్చి గుట్టు చప్పుడుగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. దీని వెనుక పిడుగురాళ్ల,

**బియ్యం మాఫియా**
**రేపటి కథనం :**
**దాచేపల్లిలో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా..**

దాచేపల్లి, మాచవరం మండలాలకు చెందిన ముగ్గురు (త్రినేత్రులు) పక్కా వ్యూహంతో బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారు. పిడుగురాళ్ల చుట్టుపక్కల రేషన్ బియ్యం సేకరించి, వాటిని ఇక్కడ పాలిష్ చేస్తున్నారు. పిడుగురాళ్లలో ఉన్న రైస్ మిల్లు వీరికి అడ్డాగా మారింది. వీరికి దాచేపల్లి, పిడుగురాళ్ల ప్రాంతాల్లో ఉన్న కొంతమంది కౌన్సిలర్ల సహకారం కూడా ఉన్నట్లు తెలిసింది పిడుగురాళ్ల అక్రమ వ్యాపారిపై ఇప్పటికే నరసరావుపేటలో కేసులు ఉన్నట్టు తెలిసింది. ఇతన్ని అధికార కూటమి నేతలు, పోలీసులు రక్షిస్తున్నట్లు సమాచారం. ఇతని నిర్వహిస్తున్న అక్రమంగా గోదాంలో బియ్యం నిలవలు ఉంటున్న ఏ అధికారి ఆ గోడౌన్ కు వెళ్లి పరిశీలించే సాహసం చేయటం లేదు. పిడుగురాళ్ల , దాచేపల్లి, మాచవరం మండలాల్లోని గ్రామాల నుంచి ఇక నిత్యం నిశి రాత్రి వేళ వాహనాలలో రేషన్ బియ్యం గోడౌన్, మిల్లుకు తరలిపోతూనే ఉన్నాయి. ఇతని అక్రమ వ్యాపారం తెలిసినా అధికారులు దాడుల మాత్రం చేయడం లేదు.

దీంతో వైసిపి బియ్యం మాఫియాని మించి. అధికార పార్టీ నేతల మాఫియా సాగుతోందని పలు విమర్శిస్తున్నారు.. అయిన రేషన్ మాఫియా భయం లేకుండా యథేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు. గతంలో ఈ రైసు మిల్లు పై కొన్ని కేసులు ఉన్నట్లు తెలిసింది. రేషన్ అక్రమాకులపై 6 ఏ కేసులు నమోదు అవుతున్నా వారిలో అదురూ బెదురూ లేకుండా పోయింది. పత్రికలు ప్రశ్నిస్తే రాసుకోండి, ఏం చేస్తారో చేసుకోండి .. అంటూ బెదిరింపులకు దౌర్జన్యాలకు దిగే పరిస్థితి ఏర్పడింది. ఈ వ్యాపారాన్ని ఇంత పెద్ద మొత్తంలో కొనసాగిస్తు న్నారంటే. వారి ధైర్యం ఎలాంటిదో అర్థమయిపోతుంది ఎవరి అండతో ఈ రేషన్ దందా కొనసాగుతుంది అని పరిసర ప్రజలకు చర్చించుకుంటున్నారు. అయినా అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేసి నామమాత్రంగా కేసులు నమోదు చేస్తుండడంతో రేషన్ దందా కొనసాగుతుంది. ఇక పోలీసులు, రెవిన్యూ, విజిలెన్స్ అధికారులు రేషన్ బియ్యం అక్రమ తరలింపు వ్యవహారం చూసి వారిచ్చే ముడుపులకు ఆశపడి చూడనట్టు వదిలేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ రేషన్ బియ్యం మాఫియా జోరుకు కళ్లెం వేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం మండలాల్లో అక్రమంగా రేషన్ దందా నిర్వహిస్తున్న ఈ ముగ్గురు త్రినేత్రుల రేషన్ అరాచకాలకు కళ్లెం వేయాల్సిన బాధ్యత అధికారులు, పౌరసరఫరాల శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులకు ఉంది..

## పిడుగురాళ్ల జడ్జికి బార్ అసోసియేషన్ సన్మానం

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల కోర్టు జడ్జి మురళి గంగాధరరావు బదిలీపై రంపచోడవరం జూనియర్ సివిల్ జడ్జిగా వెళుతున్న సందర్భంగా కలసి పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ & బార్ అసోసియేషన్ మెంబర్స్ తరఫున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.కుమారస్వామి, సీనియర్ బార్ అసోసియేషన్ మెంబర్ దారా చెన్నయ్య, సెక్రటరీ కోప్పూరి వెంకటేష్ , సభ్యులు పి మాణిక్యం, మంద జాకబ్, కె.కోటి, ఉడతా కోటేశ్వరరావు, పి.నవ్య తదితరులు పాల్గొన్నారు.



## మినరల్స్ లేని మినరల్ వాటర్ ప్లాంట్స్

(మొదటి పేజీ తరువాయి)

వేసవిలో నీటి సమస్య పెరిగిపోవడంతో మనుషుల జీవన విధానం,ఆరోగ్యం తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. ఒకప్పుడు పల్లెల్లో బావులు,బోర్ల నుంచి వచ్చే నీటిని,పట్టణాలు,నగరాల్లో కుళాయి నీటిని తాగేవారు.ప్రస్తుత రోజుల్లో ప్రజలు ధనిక,పేద అనే తేడా లేకుండా మినరల్ వాటర్‌ను ఉపయోగించడం మొదలుపెట్టారు. పేరుకే మినరల్ వాటర్ మినరల్స్ లేని పరిస్థితి. ప్రజల అవసరాలను ఆదాయ వనరుగా మార్చుకున్న వ్యాపారులు. పల్లెలో పట్టణం అనే తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఈ వ్యాపారం అడ్డు అదుపు లేకుండా వృద్ధి చెందింది. అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మినరల్ వాటర్ పేరుతో జనరల్ వాటర్ అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో..మనం రోజూ మినరల్ వాటర్ పేరిట తాగుతున్న నీళ్లలోనూ 'మినరల్' అంతే ఉంటుందంటే అతిశయోక్తి కాదు.కాసులకు కక్కుర్తి పడిన వ్యాపారులు కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అయినా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. నష్టం జరిగితేనే స్పందిస్తారని ప్రజలు అనుకున్నట్లు కాకుండా, నష్టం జరగకముందే స్పందించి చర్యలు తీసుకోవాలంటున్నారు సామాన్య ప్రజలు.కొన్ని చోట్ల బోరు, కుళాయి నీటినే శుద్ధి చేసి మినరల్ వాటర్ పేరుతో విక్రయిస్తుండడం గమనార్హం.ఆ నీటిని తాగిన ప్రజలు వారికి తెలియకుండానే అనారోగ్యం పాలవుతున్నారు.సత్తెనపల్లి నియోజకవర్గంలో సుమారు 350కి పైగా మినరల్ వాటర్ ప్లాంట్లు ఉన్నాయి.అయితే వీటిలో ఎన్ని ప్లాంట్లకు అనుమతి ఉందో, ఐఎస్ఐ అనుమతి లేదనే ఆరోపణలకు అధికారుల సమాధానం చెప్పాలి. కనీస ప్రమాణాలు లేకుండా యదేచ్ఛగా వెలుస్తున్నయి వాటర్ ప్లాంట్లు. మినరల్ వాటర్ ప్లాంట్ నెలకొల్పాలంటే ఏడాదికి కనీసం రూ.5 నుంచి రూ.10 లక్షల వరకు ఖర్చవుతుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిబంధనలు పాటించడంతోపాటు ఐఎస్ఐ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలి.ప్లాంట్‌లో ఫార్మాసిస్టులు, ఇతర వర్కర్లు ఉండాలి. వారికి ప్లాంట్ యజమానులే ఆరోగ్య పరీక్షలు చేయించాలి. నీటిలో మినరల్స్ ఎంత శాతం ఉన్నాయో ఫార్మాసిస్ట్ నిర్ధారణ చేయాలి. నీటిలో లవణాలు, ఖనిజాలు సరైన మోతాదులో ఉంటేనే విక్రయించాలి. తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించడంతోపాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అంతేకాకుండా మినరల్ వాటర్ ప్లాంట్‌లలో ప్రతి 10 వేల లీటర్ల నీటికి ఒకసారి ఫిల్టర్లు మార్చాల్సి ఉంటుంది.అయితే నిర్వాహకులు నెలల తరబడి వీటిని మార్చకుండానే నీరు సరఫరా చేస్తున్నారు.కొన్ని సందర్భాల్లో బోరు నీరే నేరుగా వినియోగదారులకు సరఫరా అవుతోంది.ఫిల్టర్లు మార్చకపోవడంతో బ్యాక్టీరియా పెరగడం, నాచు వంటివి పేరుకుపోయి ఆ నీరు తాగిన వారు అనారోగ్యం పాలవుతున్నారు. అంతే కాకుండా వాటర్ నిలువ ఉంచే ట్యాంకులను సంవత్సరాలు గడిచిన శుద్ధి చేయరు.ఈ ప్లాంట్లను పర్యవేక్షిం చాల్సిన అధికారులు ప్లాంట్ల వారి దగ్గర నుండి మామూళ్ళు తీసుకునీ నిమ్మకు నీరేత్తినట్లుగా ఉంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు మొక్కుబడిగా పర్యవేక్షణ చేస్తున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. మినరల్ వాటర్‌కు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో గల్లీకి ఒక ప్లాంట్ ఏర్పాటు చేసి పోటాపోటీగా వ్యాపారాలు చేస్తున్నారు.దోపిడీ కొనసాగిస్తున్నారు. మినరల్ వాటర్ కాకుండా కేవలం శుద్ధి చేసిన నీటిని విక్రయిస్తున్నారు. సత్తెనపల్లి పట్టణంలో మరియు పరిసర ప్రాంత కొన్ని గ్రామాలలో అయితే బావిలో నుండి నీరును డ్రమ్ములు ద్వారా తీసుకువచ్చి ఎటువంటి ఫిల్టర్లు చేయకుండా ఆ నీరునే రూ.10లకు అమ్ముతున్నారు. గతంలో కలుషితమైన మినరల్ వాటర్ తాగి పిడుగురాళ్ల లెనిన్ నగర్లో నలుగురు మృతి చెందిన సంఘటనలే అందుకు నిలువెత్తు నిదర్శనం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మినరల్ వాటర్ పేరుతో కలుషితనీరు సరఫరా చేసే వాటర్ ప్లాంట్ లపై తనిఖీలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

## నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

స్వర్ణాంధ్ర ఏ 2047 సాధన దిశగా అన్ని రంగాల్లో 15 శాతం వృద్ధి సాధించే లక్ష్యంతో రానున్న ఐదు సంవత్సరాలలో రాష్ట్ర , జిల్లా స్థాయిలో విజన్ యాక్షన్ ప్లాన్ రూపొందించడం జరిగిందన్నారు. దీనికీ అనుగుణంగా నియోజకవర్గ స్థాయిలోను స్థానిక శాసనసభ్యులను సమన్వయం చేసుకుంటూ విజన్ యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సి ఉందన్నారు. స్థానిక అవసరాలకు, పరిస్థితులకు అనుగుణంగా ఆర్థిక వృద్ధి సాధించేందుకు అవకాశం ఉన్న రంగాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో వివరాలతో యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. నియోజకవర్గం లోని అన్ని రంగాల వివరాలను సేకరించి క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వృద్ధికి అవకాశం ఉన్న రంగాల్లో నూతన ప్రాజెక్టులు ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ రూపొందించడం తోపాటు వాటిని సక్రమంగా అమలు అయ్యేందుకు ఉన్న అవకాశాల వివరాలను తెలియజేయా లన్నారు. శిక్షణ కార్యక్రమంలో ప్రణాళిక విభాగం అధికారులు కన్సల్టెన్సీ నిపుణులు తెలియజేసిన అంశాలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకొని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్రణాళికలు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సిద్ధం చేయాలి అన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్రణాళికలు రూపొందించటంలో పరిగణ లోకి తీసుకోవాల్సిన అంశాలపై ప్రణాళిక విభాగం డైరెక్టర్ రాంబాబు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణ అందించారు. కార్యక్రమంలో సిపిఓ శేషశ్రీ, ప్రణాళిక విభాగం సలహాదారు సీతాపతి, గుంటూరు, పల్నాడు, బాపట్ల నియోజ కవర్గ ప్రత్యేక అధికారులుగా నియమించిన జిల్లా అధికారులు, సీఎపీ ఎస్‌లుగా నియమించిన సచివాలయ ఉద్యోగులు, కన్సల్టెన్సీ నిపుణులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రసాపుత్ర లక్ష్మయ్య భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం అరెపల్లి ముప్పాళ్ళ గ్రామానికి చెందిన రసాపుత్ర లక్ష్మయ్య భౌతికాయానికి మాజీ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి, నివాళులర్పించి ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట రొంపిచర్ల మండల కన్వీనర్ కురగంటి శ్రీనివాసరెడ్డి , రొంపిచర్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పచ్చవ రవీంద్ర బాబు , పదాల హనిమి రెడ్డి , చీమల శ్రీనివాస రెడ్డి , మోతుకూరి వెంకటేష్ గారు మరియు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ





**నరసరావుపేట మేజర్ న్యూస్:**

రొంపిచర్ల మండలం తురుమెళ్ల గ్రామంలో గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా" చదలవాడ అరవింద బాబు టిడిపి కూటమి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ గ్రామంలో టిడిపి నాయకుల ఇళ్ల మీద వ్యక్తుల మీద గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు ఎన్నో దాడులు చేశారు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది ప్రజలకున్న ఇబ్బందులు తెలుసుకోవడానికే ఈ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని మే 2న ప్రధాని నరేంద్ర మోదీ అమరావతికి రావడం జరుగుతుందాని మోదీ సభను మనందరం కలిసి విజయవంతం చేయాలి తురుమెళ్ల గ్రామంలో టిడిపి కార్యకర్తలు మీద వైసీపీ చేసిన దాడులపై చట్టపరంగా చర్య తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమలపై సమీక్షా సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ





నరసరావుపేట మేజర్ న్యూస్: నరసరావుపేట పట్టణంలో మున్సిపల్ గెస్ట్ హౌస్ నందు అధికారులతో ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశానికి నరసరావుపేట శాసన సభ్యులు డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావుపేట పట్టణంలో పారిశు ద్ధ్య పనులు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి రోజు పారిశుద్ధ్య కార్మికులు విధులలో పాల్గొనాలని వార్డు శానిటరీ సెక్రటరీలు బాధ్యతలు తీసుకోవాలని కోరారు అదేవిదంగా అమరావతిలో మే 2 వ తేది ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు వెళ్ళుటకు బస్సులు ఆహార ఏర్పాట్ల గురించి అధికారులతో సమీక్షించారు ప్రధాని పర్యటన విజయవంతంగా జరుగుట కొరకు అధికారులు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావో ఎంఈ డిఈ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాపం - విద్యార్థుల పాలిట శాపం

### వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య



గుంటూరు మేజర్ న్యూస్ :

అందరికీ విద్య అందించడం అసలు ప్రభుత్వం బాధ్యతే కాదన్నట్లు.. కార్పొరేట్ విద్యా సంస్థల కొమ్ము కాస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఖరి వలన గతేడుతో పోలిస్తే ఈ ఏడు పదవ తరగతి పరీక్షా ఫలితాలు దిగజారాయని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ధ్వజమె త్తారు. చంద్రబాబు పాపం పేద విద్యార్థుల పాలిట శాపంగా మారిందని ఆయన మండి పడ్డారు. శుక్రవారం పానుగంటి చైతన్య మీడియాతో మాట్లాడుతూ, పదో తరగతి ఫలితాలతో చంద్రబాబు చేతగానితనం మరోసారి బయటపడిందని విమర్శించారు. అమ్మ ఒడికి మంగళం పాడేసి.. సర్కార్ బడులను నిర్లక్ష్యంతో భ్రష్టు పట్టించారని ఆయన నిందించారు. అందుకే వైయస్ జగన్ హయాంతో పోలిస్తే పాస్ పర్సెంటేజ్ భారీగా తగ్గిందని ఆయన ఆరోపించారు. ఇంగ్లీష్ మీడియంపై కక్ష, యూపీ పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల తొలగింపు వంటి అస్తవ్యస్తమైన నిర్ణయాల వలనే ఫలితాలు దారుణంగా దెబ్బతిన్నా యని పానుగంటి అభిప్రాయపడ్డారు. మరోవైపు గతేడాది సెప్టెంబర్ వరకు టీచర్ల సర్దుబాటు చర్యలతోనే విద్యా సంవత్స రంలో విలువైన సమయమంతా వృధా అయిపోయి ఫలి తాలు అదుగంటాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు మీకు 15వేలు, మీకు 15వేలు అని ఊదరగొట్టిన చంద్రబాబు, నారా లోకేష్ ఇప్పుడు మీకేం లేదు.. మీకేం లేదు.. అంటూ విద్యార్థులకు పంగనా మాలు పెట్టారని వ్యాఖ్యానించారు. పేద విద్యార్థులంటే ఎందుకంత కోపమో వారు బదులీయాలని పానుగంటి చైతన్య వారిని డిమాండ్ చేశారు.

## ఏక మొత్తంగా ఆస్తి పన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీ 5 రోజులే..



గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ : 50 శాతం వడ్డీ రాయితీ, 5 శాతం రాయితీతో ముందస్తు పన్ను చెల్లింపుకు 5 రోజులే గడువు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025–26) సంబందించిన ఆస్తి పన్నును ముందస్తుగా ఏప్రిల్ నెలాఖరులోపు ఏక మొత్తంగా చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ లభిస్తుందని, అలాగే ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్నుబకాయిలను ఒకేసారి ఏక మొత్తంగా చెల్లిస్తే వారికి వడ్డీపై 50 శాతం రాయితీని కూడా ఈ నెలాఖరులోపు చెల్లించి పొందవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నును ముందస్తుగా ఏక మొత్తంగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించిందని, ఈ నెల 30లోపు ఆస్తి పన్నుని ఏక మొత్తంగా చెల్లిస్తే పన్ను రాయితీ లభిస్తుందని తెలిపారు. అలాగే ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్నుబకాయిలను ఒకేసారి ఏక మొత్తంగా చెల్లిస్తే వారికి వడ్డీపై 50 శాతం రాయితీని కూడా ఈ నెలాఖరులోపు చెల్లించి పొందవచ్చని తెలిపారు. నగరంలోని ఆస్తి, ఖాళీ స్థల పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు. ఆస్తి పన్నుదారులకు సౌలభ్యంగా జిఎంసి ప్రధాన కార్యాలయంలో 8, సర్కిల్ కార్యాలయంలోని 6 ట్యాక్స్ కలెక్షన్ కౌంటర్లు ప్రతి రోజు ఉదయం 7 నుండి రాత్రి 8 గంటల వరకు పని చేసేలా ఏర్పాటు చేశామని తెలిపారు.

**సాతులూరు గ్రామంలో అయినవోలు పుణ్యవతి అకాల మరణానికి చింతిస్తూ వారి పార్థివదేహానికి సంతాపం తెలియజేసిన మన ఎం ఎల్ ఏ డా. చదలవాడ అరవింద బాబు**

- నరసరావుపేట మేజర్ న్యూస్



# పల్నాడు జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు






పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సున్నితమైన భాషతో మాట్లాడాలని, వారితో మమేకమై సమస్యలను ఓపికగా విని, ఫలితంగా బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలని పోలీస్ అధికారులకు సూచించారు.మహిళలు, బాలికలు, చిన్నారుల ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, వారికి సంబంధించిన కేసుల విచారణ సమయంలో తప్పనిసరిగా మహిళా పోలీస్ అధికారి గాని, సిబ్బంది గాని ఉండేటట్లుగా చూసుకోవాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా చర్యలు చేపట్టి, పోర్టల్ లో డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలన్నారు. పోక్సో కేసులు, మహిళల పై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు మొదలైన కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని మరియు సదరు నేరాలు అరికట్టే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండే విధంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని, వేగ నియంత్రకాలు ట్రాఫిక్ సూచనలను తెలిపే సైన్ బోర్డులను అవసరమైన చోట స్టాప్ బోర్డ్స్ ను ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని సూచించారు.పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలి.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ప్రతిరోజు దాడులు నిర్వహించాలన్నారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి వారిని పూర్తిస్థాయిలో కట్టడి చేస్తే నేరాలు కూడా తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిటిషన్లు, పోకసో కేసులు, గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, చీటింగ్ కేసులు, 174 .సీఆర్ కేసులు, మిస్సింగ్ కేసులు, , గంజాయి, నాటుసారా ల కట్టడికి తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షించారు. జిల్లా ఎస్పీ గారు అధికారులతో మాట్లాడుతూ 112 ఎమర్జెన్సీ నెంబర్ల నుండి వచ్చు కాల్స్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాటి పట్ల నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. కాల్ వచ్చిన సమయం మరియు సంఘటన స్థలానికి చేరుకున్న సమయాన్ని పరిగణలోకి తీసుకొని నిర్లక్ష్యంగా స్పందించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అధికారులను హెచ్చరించారు. రౌడీలు, సస్పెక్ట్ లు,పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. వారి ప్రవర్తన ఎలా ఉంది, వారు కొత్త వ్యక్తులను ఎవరినైనా కలుస్తున్నారా, ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉంటుందా వంటి సమాచారాన్ని సేకరించుకోవాలన్నారుగంజాయి అక్రమ రవాణా,క్రయ విక్రయాల పై కఠినంగా వ్యవహరించాలన్నారు జిల్లాలో ఎక్కడైనా గాంజా ను అమ్మేవారు ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నాటుసారా తయారీ, క్రయ విక్రయాలు పై నిఘా వుంచి వాటిని ఎప్పటికప్పుడు అరికట్టాలని, ఆ ప్రదేశాలలో కార్డన్ అండ్ సెర్చ్ లు, దాడులు నిర్వహించాలన్నారు. గతంలో నాటుసారా సంబంధిత కేసులలో బైండోవర్ చేసిన వ్యక్తులు మరల పట్టుపడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. విచారణ దశలో వున్న కేసులను సాంకేతిక పరిజ్ఞాన్ని, వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి వేగవంతంగా దర్యాప్తు చేసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ వేయాలన్నారు. కోర్టులో ట్రైల్ సక్రమంగా జరిగే విధంగా సంబంధిత డీఎస్పీ, సిఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు స్వయంగా పర్యవేక్షించుకోవాలన్నారు.సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా న్యాయమూర్తి ఎదుట సాక్ష్యం చెప్పేవిధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. నిందితుడికి కోర్టు శిక్ష విధించినప్పుడే మనం బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు.ఈ నెలలో ఎడ్లపాడు మరియు చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ లోని కేసులలో కోర్టు శిక్షలు విధించడం జరిగింది. శిక్షలు పడటానికి కృషి చేసిన చిలకలూరిపేట రూరల్ సిఐ, ఎడ్లపాడు ఎస్ఐ మరియు చిలకలూరిపేట రూరల్ ఎస్సై ఎస్పీ అభినందించారు.ఈ సమావేశంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పి అడ్మిన్ జె.వి.సంతోష్ , నరసరావుపేట డిఎస్పి కే. నాగేశ్వరరావు , సత్తెనపల్లి డిఎస్పి ఎం.హనుమంతరావు ,ఆర్ ఐ లు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం



తెనాలి, మేజర్ న్యూస్

ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ర్యాలీని ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ ప్రారంభించారు. శుక్రవారం తెనాలి పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మున్సిపల్ ప్రజారోగ్య శాఖ అధికారిని డాక్టర్ హెలెన్ నిర్మలతో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ మలేరియాపై అవగాహన కల్పించి మలేరియా నిర్మూలనే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 2027 నాటికి మలేరియా కేసుల సంఖ్యను 2030 నాటికి భారతదేశాన్ని మలేరియా రహిత భారతదేశం గా చేయాలని ప్రభుత్వ లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రజలు దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని కోరారు. అనంతరము ఇన్చార్జి సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి మాట్లాడుతూ ప్రజలు నీటి నిల్వలు లేకుండా వారానికి ఒకసారి మార్చుకొనవలెనని కోరారు. అందుకు ఫ్రైడే డ్రై డే గా పాటించాలని కోరారు. తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీ కంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ ముఖ్యంగా మలేరియా దోమ కాటు వలన వ్యాపిస్తుంది కనుక ప్రజలు ఇంటిలోనూ ఇంటి చుట్టుపక్కల పరిసరాలలో నీటి నిలువలు లేకుండా చూసుకొనవలెనని సూచించారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మరియు మునిసిపల్ ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కారుమూరి హెలెన్ నిర్మల ఆధ్వర్యంలో వార్డ్ హెల్త్ సెక్రటరీస్ ఆశా కార్యకర్తలు మలేరియా ఫైలేరియా సిబ్బంది మరి యు సెయింట్ పీటర్స్ నర్సింగ్ ఇనిస్ట్యూట్ మరియు జీవనజ్యోతి హోప్ నర్సింగ్ విద్యా ర్ధినిలు మరియు స్థానిక ప్రజలతో శివాజీ చౌక్ వద్ద మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సెయింట్ పీటర్స్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ కాకి సుమన్, ప్రిన్సిపల్ డి సునీత, టీచర్ ఎం శ్రీ కన్య సహాయ సహకారాలు అందించారు.

# కేశకండనదారుల వేతనం పెంపు హర్షణీయం

తెనాలి, మేజర్ న్యూస్

రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో కేశఖండన దారులకు రూ.25 వేల వేతనం అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకున్నారని రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కురగంటి రఘురామయ్య ఒక ప్రకటనలో వర్షం వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల అభివృద్ధి సీఎం చంద్రబాబు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ల తోనే సాధ్యం అని మరొక్కసారి రుజువు చేసుకున్నారని, దేవా లయాల్లో కేశఖండన దారులకు గత ప్రభుత్వం రూ.20 వేల చేస్తే దాన్ని రూ.25 వేలకు పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. - 44, 6-ఎ కేటగిరీ కింద దేవాలయాలలో కేశఖండన పని చేస్తున్న వారికి వర్తించేలా జీవో జారీ చేశారని తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని కొన్ని దేవాలయాల్లో ప్రస్తుతం కేశఖండన టిక్కెట్టుకు 40 రూపాయలు గా ఉంది. దేవస్థానం వసూలు చేసి, ఆ మొత్తాన్ని కేశఖండన దారులకు ఇస్తున్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేసుఖండన టిక్కెట్ రేటుకూడా పెంచి, ఆ నగదు నాయి బ్రాహ్మణులకు ఇప్పించవలసిందిగా కూటమి ప్రభుత్వాన్ని కోరారు. క్షవరశాలలకు 200 యూనిట్ల లోపు వాడుకునే వారికి ఉచిత విద్యుత్ ప్రకటించారు. అది కూడా జీవో త్వరలో ఇప్పించవలసిందిగా కోరుతున్నామని పేర్కొన్నారు.

## చంటి కుటుంబానికి ఎమ్మార్పీఎస్ నాయకుల ఆర్థిక సహాయం



తెనాలి, మేజర్ న్యూస్

పైరాలసిస్ తో బాధపడుతున్న పోలిమట్ల చంటి కి టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు సోపాటి కిరణ్ మిత్రబృందం రూ. 10 వేల ఆర్థిక సహాయము అందించారు. రూరల్ మండలపరిధిలోని మల్లెపాడు గ్రామానికి చెందిన చంటి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఆర్థిక సహాయంతో పాటు సరుకులను అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిలకా కిరణ్, అత్తోట ప్రసాద్, ఏసురాజు, దొప్పలపూడి శ్యామ్, కోపల్లె శ్రీనివాసరావు, రావూరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కళాశాలకు “అటానమస్ గుర్తింపు”

నరసరావుపేట మేజర్ న్యూస్:

స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలకు యు.జి.సి న్యూ ఢిల్లీ వారి నుండి “అటానమస్ గుర్తింపు” లభించిందని ప్రిన్సిపాల్ డా. జి. నాగ




మల్లేశ్వర రావు తెలియచేశారు. కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతూ తమ కళాశాలకు అటానమస్ గుర్తింపు రావడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ అటానమస్ గుర్తింపు ద్వారా మా కళాశాలకు ప్రాధాన్యత పెరగడంతో పాటు అనేక మంది విద్యార్థులు ఉన్నతముగా విద్యనభ్యసించడానికి ఈ అటానమస్ గుర్తింపు ప్రామాణికముగా మాకు ఉపయోగపడుతుందని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నాగ మల్లేశ్వర రావు మాట్లాడుతూ విద్యా రంగములో అటానమస్ గుర్తింపు లభించడం అనేది తమ కళాశాలకు మంచి పరిణామమని తెలియజేశారు. ఈ గుర్తింపు వలన విద్యార్థులకు ఉన్నతమైన ప్రమాణాలతో కూడిన విద్యాభోధనను అదించడతో, పాటు త్వరితగతిన ఉద్యోగాలు పొందుటలో విద్యార్థులకు ఈ అటానమస్ గుర్తింపు ఉపయుక్తముగా ఉంటుందని వివరించారు. పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం సేవాభావంతో స్థాపించిన తమ ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ గుర్తింపు రావడం మా భాధ్యతను మరింత పెంచడంతో పాటు, అందరికి విద్యాఫలాలు అందించేందుకు కృషి చేస్తామని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ .షేక్. కరీమ్ మొహిద్దిన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ . డా. షేక్. మస్తాన్ షరీఫ్ తెలియచేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నాగ మల్లేశ్వర రావు ఛైర్మన్ షేక్. మీరావలి సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ .షేక్. కరీమ్ మొహిద్దిన్ మేనేజింగ్ డైరక్టర్ డా. షేక్. మస్తాన్ షరీఫ్ కళాశాల ఎగ్జికూటివ్ డైరక్టర్ శ్రీమతి షేక్ నజీమా భోదన మరియు భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం లో చివరిగా ఈశ్వర్ కళాశాలకు “అటానమస్ గుర్తింపు” పొందుటలో తోడ్పాటును అందించిన భోదన మరియు భోదనేతర సిబ్బంది మరియు విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ మరియు కాలేజీ యజమాన్యం హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## టిడిపి వార్డు 5 ఇన్చార్జివెంకటేశ్వర్ పైగుర్తు తెలియని వ్యక్తులు బీరు బాటిల్స్ తో దాడి

**తెనాలి, మేజర్ న్యూస్**



టిడిపి వార్డు ఇన్చార్జి ఎన్నికలు నేపథ్యంలో ఏకగ్రీవమైన జంగాల వెంకటేశ్వర్ పై గురువారం రాత్రి నిద్రిస్తున్న తనపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన సంఘటన నరసరావుపేట క్రిస్టియన్ పాలెంలో జరిగింది. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీడీపీ వార్డు చైర్మన్‌గా ఎన్నికైన తనని అంతముందించాలని దాడి చేశారని జంగాల వెంకటేశ్వర్లు వాపోయారు. నిద్రిస్తున్న జంగాల వెంకటేశ్వర్లుపై బీరు బాటిల్స్‌తో దాడి ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్న వెంకటేశ్వర్లు దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## పహల్గాం దాడి పిరికిపంద చర్య



**తెనాలి, మేజర్ న్యూస్ :**

జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మంది హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తూ ఆ పార్టీ పీఏసీ చైర్మన్,రాష్ట్ర మంత్రినాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు శుక్రవారం మార్కెట్ వంతెన వద్ద మానవహారంగా శాంతియుత నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

## 27న ఉచిత మెగా వైద్య శిబిరం

**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

నరసరావుపేట పట్టణంలోని కిడ్నీ కేర్ ఆస్పత్రి వారి సౌజన్యంతో డాక్టర్ అబ్బాస్ షేక్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈమేరకు ఆయన శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈనెల 27 అనగా ఆదివారం ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నరసరావుపేట పట్టణంలోని ఇస్లాంపేట వద్ద ఉన్న ఎస్.జె.ఎస్. ఫంక్షన్ హాలులో అనుభవజ్ఞులైన 20 మంది డాక్టర్లు, 30మంది నర్సింగ్ వాలంటీర్లతో శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. రూ.4500 విలువ చేసే రక్త పరీక్షలు, ఈసీజీ, 2డీ ఎకో, అల్ట్రా సౌండ్, నర్వ్ కండక్షన్ స్టడీ, బోన్ మారో డెన్సిటి, చెవు, ముక్కు, గొంతుకు సంబంధించిన పరీక్షలు పూర్తి ఉచితంగా చేస్తామని తెలిపారు. అలాగే పది రోజుల వరకు మందులు కూడా అందజేస్తామన్నారు. ఈ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## గంజాయి కేసులో ఇద్దరి నిందితుల అరెస్ట్

### -250 గ్రాముల గంజాయి స్వాధీనం

### -వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ డి వినోద్ కుమార్

**మంగళగిరి, మేజర్ న్యూస్:**



గంజాయి సేవించడంతో పాటు గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరి నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 250గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సిఐ డి వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలోని సీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.తెనాలి చెంచుపేటకు చెందిన గాజులవర్తి సన్నిపాల్, తెనాలి సీబీఎన్ కాలనీకి చెందిన పాటి బండ్ల జాషువా అనే ఇద్దరు యువకులు గత కొంతకాలంగా మంగళగిరి పట్టణ పరిధిలో గంజాయి సేవించడంతో పాటు విక్రయాలకు పాల్పడుతున్నారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఉత్తర్వుల మేరకు నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ సీఐ వినోద్ కుమార్ తన సిబ్బందితో పట్టణంలోని అజయ్ నగర్ లో గురువారం ఆకస్మిక దాడి నిర్వహించారు. అదే సమయంలో ఇద్దరు యువకులు గాజులవర్తి సన్నిపాల్, పాటి బండ్ల జాషువా లు స్కూటీ వాహనం డిక్కీలో గంజాయి తో పట్టుబడ్డారు. నిందితుల వద్ద నుంచి 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి న్యాయస్థానంలో హాజరుపర్చారు.

## అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారుల జాప్యం తగదు- మంత్రి మనోహర్

**తెనాలి, మేజర్ న్యూస్**

కొన్ని విషయాలపై మున్సిపల్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడంపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల పనితీరులో పూర్తిగా మార్పు రావాలని లేదంటే సహించేది లేదని హెచ్చరించారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహిళా మండలి భవన ఆధునీకరణ పనుల జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. మే 1 నాటికి పనులన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. తెనాలి పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. నెల రోజుల్లో పూర్తిగా వీధి కుక్కల నియంత్రణ జరగాలని ఆదేశించారు. వీఎస్సార్ కళాశాల సమీపంలోని ఫైకాస్ పార్కు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. కొందరు కాంట్రాక్టర్‌లు పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల విషయంలో జాప్యం చేస్తున్నట్లు అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తగిన హెచ్చరికలు జారీ చేసి వారు పనిచేసే విధంగా చూడాలని సూచించారు. వేసవి సమీపించిన నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన మురుగు, పంట కాల్వల పూడికతీత పనులు మే 1న ప్రారంభించి నెలాఖారు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఐతానగర్, మల్లెపాడు, సుల్తానాబాద్‌లో క్రైస్తవుల సమాధుల తోటకు స్థల సేకరణ జరపాలన్నారు. అందుకు అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. మధ్యలో ఆగిపోయిన అర్బన్ హెల్త్ సెంటర్‌లు, మున్సిపల్ స్కూల్ నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలు తనకు అందజేయాలని కోరారు.

వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి పట్టణ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా రూ.10కోట్లు నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకురావడం జరిగిందన్నారు. వాటిని దేనికి ఖర్చు చేయాలి అనే దానిపై చర్చించినట్లు చెప్పారు. జూన్ 1లోపు తెనాలి పురపాలక సంఘ కార్యాలయాన్ని ఖాళీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దానిని పడగొట్టి నూతన కార్యాలయాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. అలాగే స్కైవాక్‌ను కూడా నిర్మించేందుకు డిజైన్స్ రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బండి శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు, ఇన్‌ఛార్జి ఎంఈ ఆకుల శ్రీనివాసరావు, ఆరోగ్యాధికారిణి డాక్టర్ కె.హెలెన్ నిర్మల, మెప్మా సీఎంఎం విజయకుమారి, ఆర్‌వో రాంప్రసాద్, ఏసీపీలు శివన్నారాయణ, వాణి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి నాదెండ్ల

చెంచుపేట జిల్లా వైద్యశాల వద్ద నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు, చెంచుపేటలోని రావి టవర్స్ వద్ద నిర్మించనున్న డ్రెయిన్ నిర్మాణ పనులు, బుర్రిపాలెం రోడ్డులో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులు, 8వ వార్డులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు మంత్రి మనోహర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్‌చైర్మన్ అత్తోట నాగవేణి, కమిషనర్ శేషన్న, తహశీల్దార్ గోపాలకృష్ణ, డీఎస్పీ జనార్ధనరావు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల

సత్తెనపల్లి మేజర్ న్యూస్: ముప్పాళ్ళ మండలం కుందురు వారిపాలెం గ్రామానికి చెందిన కంది వెంకట నరసింహారెడ్డి కుమార్తె దుర్గా యశస్విని నూతన వస్త్ర బృహకరణ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సైకం వెంకటప్ప రెడ్డి, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించిన సత్తెనపల్లి విద్యార్థి

సత్తెనపల్లి మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన ప్రత్తిపాటి అంకిత్ పాల్ గిన్నిస్ బుక్ రికార్డు సొంతం చేసుకున్నారు. విజయవాడలోని హలెల్ మ్యూజిక్ స్కూల్ ద్వారా సంగీతం నేర్చుకొని 2024 డిసెంబర్ 1న 18 దేశాల్లోని 1046 మందితో స్వరాలు ఆలపించి ఈ రికార్డును సొంతం చేసుకున్నారు. శుక్రవారం గిన్నిస్ బుక్ రికార్డ్ ధ్రువీకరణ పత్రం మెడల్స్ ను విజయవాడలో అందుకున్నారు. తండ్రి తోచిన నిర్వహణ కాగా తల్లి వరలక్ష్మి ఉపాధ్యాయరాలు. అంకిత పాల్ ప్రస్తుతం పీఎం కేంద్రీయ విద్యాలయంలో ఎనిమిదోవ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు అభినందించారు.

## నిఘా వర్గాల వైఫల్యమే ఉగ్ర దాడికి కారణం : మేకపోతుల శ్రీనివాసరెడ్డి

మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: కాశ్మీర్ పహల్గాంలోని ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ సిపిఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కవ్వొత్తులతో గురువారం రాత్రి పట్టణంలో శాంతియుత ర్యాలీని నిర్వహించారు. సిపిఐ కొమెరా వీరాస్వామి భవన్ నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సుమారు 26 మంది యువకులపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ఘటనను ఉగ్రవాదుల పిరికిపందల చర్యగా భావిస్తున్నామన్నారు. ఉగ్రమూకలతో పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతుందని, భారత్ చేతిలో తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. భారత సైనికులు కన్నెర్ర చేస్తే పాకిస్తాన్ కు మనుగడ కష్టమేనన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటక ప్రాంతంలో మూడంచెల భద్రత ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, చరిత్రలో మర్చిపోలేని ఘటనకు నిఘా వర్గాల వైఫల్యమే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలతోపాటు, గుర్రంపై పర్యాటకులను బైసారన్ తీసుకువెళ్లే హుస్సేన్ కుటుంబాన్ని కూడా ఆదుకోవాల న్నారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు, ఏఐవైఎఫ్ నాయకులు నర్రా రంగస్వామి, ఎంసిపిఐయు నాయకులు మాచవరపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నివారణ పై అవగాహన ర్యాలీ

**మంగళగిరి, మేజర్ న్యూస్:**




ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో శుక్రవారం మలేరియా నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి అనూష ప్రారంభించారు. ఈ సందర్భంగా సిబ్బందిచే డాక్టర్ అనూష మలేరియా అంతం మనతోనే అంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లా డారు. అనాఫిలిస్ అనే ఆడ దోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందు తుందన్నారు. వ్యాధి సోకిన వారికి వణుకుతో కూడిన తీవ్రమైన చలి జ్వరము, వాంతులు, చెమటలు పోయుట, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, లక్షణాలు ఉంటాయన్నారు. కొన్ని సందర్భాలలో బ్రెయిన్ కి ఇన్ఫెక్షన్ అయ్యి స్పృహ కోల్పోవడం, కోమాలోకి వెళ్లే ప్రమాదం కూడా ఉందన్నారు. మలేరియా రక్తంలోకి ప్రవేశించడం ద్వారా జాండీస్, కిడ్నీ దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. మలేరియా సోకకుండా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా పొడవాటి దుస్తులు ధరించడం, పరిసరాలు నీరు నిలవకుండా శుభ్రంగా ఉంచాలన్నారు. దోమతెరలు, మస్కిటో కాయలు వాడాలన్నారు. నీటి తొట్టెలపై దోమల చేరకుండా మూతలు వేయాలన్నారు. మలేరియా లక్షణాలు కనిపిస్తే సమీపంలోని హెల్త్ సెంటర్లో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సిబ్బంది దిల్షా, వరలక్ష్మి, ధనలక్ష్మి, మలేరియా సిబ్బంది సాగర్, సైదులు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# బాలల పార్లమెంటు నిర్మాణం విధులు విధానాలపై చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం



పెదకాకాని, మేజర్ న్యూస్:- మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల మిలీనియం బాప్టిస్ట్ చర్చ్ నందు గుడ్ షెఫర్డ్ సేవా సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఇన్చార్జి సిస్టర్ లతా ఆద్వర్యంలో శుక్రవారం బాలల పార్లమెంట్ యొక్క నిర్మాణము విధివిధానాలపై చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జె. ఇస్రాయెల్ మాట్లాడుతూ సంస్థ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను గురించి వివరించడం జరిగింది . అనంతరం అత్తోట పోతురాజు బాలల పార్లమెంట్ యొక్క నిర్మాణం ఏ విధంగా జరుగుతుంది అని, ఈ బాలల పార్లమెంట్ ద్వారా పిల్లలకు సమాజం పట్ల, పిల్లలు ఎదుర్కొనే సమస్యలు వాటికి ఉన్న పరిష్కార మార్గాలను గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉచిత హెల్ప్ లైన్ నంబర్స్ గురించి అవగాహన కల్పిస్తున్నామని, వాటిని గురించి క్లుప్తంగా వివరించినారు..బాలల పార్లమెంట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము వారికున్నటువంటి సమస్యలను ఎలా గుర్తించాలో గుర్తించి నెలవారీ జరుగు సమావేశంలో ఆ సమస్యల పైన చర్చలు జరిపి సంబంధిత అధికారులను దృష్టికి తీసుకొని వెళుతున్నట్లు తెలిపారు. అలానే గుర్తించిన సమస్యలకు పరిష్కార మార్గాలు కూడా తెలుసుకుంటున్నారన్నారు. బాలల కోసమే మన ముఖ్యంగా ఎందుకు పనిచేస్తున్నామని,అంటే వారు రేపటి తరానికి పౌరులు కాబట్టి వారి సమస్యల పైన వారు పోరాడలేరు కాబట్టి వారి కోసం పెద్దలు అయిన మనము నిలబడి వారి హక్కుల కోసం వారి సమస్యల కోసం పోరాడాలి అని తెలిపినారు. బాలల పార్లమెంటు ఏర్పాటు చేయటం వల్ల బాలలకు చిన్నతనం నుండే న్యాయకత్వ లక్షణాలు వస్తాయని తెలిపినారు. ఈ బాలల పార్లమెంట్ గ్రూప్ ఏ విధంగా ముందుకు నడిపించాలో వారికి అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఈ బాలల పార్లమెంటు అనేది పిల్లల సమస్యలను వ్యక్తపరచడానికి ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపినారు.నాగమణి మాట్లాడుతూ మేము ఈ బాలల పార్లమెంట్ లో ముఖ్యంగా పిల్లలందరికీ టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పిస్తున్నామని, తద్వారా వారికి సమస్య ఎదురైనప్పుడు వారు ఈ నెంబర్స్ కు కాల్ చేసి వారి సమస్యలను తెలియపరచి సహాయం పొందగలుగుతారనే అభిప్రాయంతో తెలియపరచడం జరుగుతుంది అని తెలిపినారు. ఈ పార్లమెంటు యొక్క నిర్మాణము మొత్తం 30 మంది పిల్లలతో ఏర్పాటు చేయబడుతుందని ఈ గ్రూపులో 12 మంది లీడర్స్ ఉంటారని,ఈ 12 మంది లీడర్స్ అందరూ కూడా వారి సమస్యలపై సంబంధిత అధికారులను కలుస్తారని తెలిపినారు.సచివాలయం మహిళా పోలీస్ జొన్నలగడ్డ రాణి మాట్లాడుతూ ఈ బాలల పార్లమెంట్ కాన్సెప్ట్ అనేది చాలా బాగుందని, పిల్లలు గ్రామస్థాయిలోనే కాకుండా గ్రామ సభలకు కూడా వాళ్ళని తీసుకువచ్చి వారి సమస్యలను అక్కడ గ్రామ సభలో మాట్లాడేలా వారికి తర్ఫీదు ఇవ్వాలని సలహా ఇచ్చినారు.మండల స్థాయిలో కూడా ఇటువంటి బాలల పార్లమెంట్లను ఏర్పాటు చేసి వారిని జిల్లా స్థాయికి కూడా తీసుకువెళ్లి వారి సమస్యల గురించి వారే వ్యక్తపరచుకునేలా వారిని తీర్చిదిద్దాలని తెలిపినారు. బాలల పార్లమెంట్ అనేది ఒక ఏరియాలోనే కాకుండా గ్రామంలో ఉన్న అన్ని ఏరియాస్ లో ఏర్పాటు చేయాలని పిల్లలందరూ కూడా ఈ పార్లమెంటులో సభ్యులుగా ఉండేలా చూడాలని దానికి కావలసిన సహాయ సహకారాలు సచివాలయం తరఫున మేము ఎప్పుడు అందుబాటులో ఉండి మా వంతు సహాయం అందిస్తామనీ తెలిపారు..సీపీసీ కమిటీ నుండి అంగన్వాడీ టీచర్ కే. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి సంస్థ ల వల్ల ఒక జనరేషన్ మార్పు చెందే అవకాశం ఉందని తెలిపారు. ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ కే. అనూష గారు మాట్లాడుతూ ఈ బాలల పార్లమెంటు యొక్క నిర్మాణం గురించి పిల్లల యొక్క తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపినారు. తల్లిదండ్రుల యొక్క పర్యవేక్షణ లేనిదే పిల్లలు మంచి మార్గంలో నడవలేరని తెలిపినారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్స్,ఏఎన్ఎం నీలిమ,ఆశ వర్కర్స సిపిసి కమిటీ సభ్యులు,గుడ్ షెఫర్డ్ సిబ్బంది, ఏ.పోతురాజు,ఎన్ నాగమణి,జై ఇస్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారు : ఎంపీపీ .షేక్ జబీన్



దుగ్గిరాల , న్యూస్ మంగళ గిరి నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర ఐటీ ,విద్య శాఖ మాత్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో దుగ్గిరాల మండల అభివృద్ధికి ప్రజాప్రతి నిధులు ,అధికారులు కృషి చేస్తున్నారని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ షేక్ జబీన్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు హాజరు కాగా ఎంపీపీ షేక్ .జబీన్ మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా 20 24 బి20 25 ఆర్థిక సంవత్సరానికి రెండో విడత మంజూరైన రెండు కోట్ల రూపాయలతో మండలంలోని నీ 18 గ్రామాల్లో 26 పనులు జరుగుతున్నాయని ఈ పనులను వేగవంతం చేయాలని కోరారు .హౌసింగ్ ఏఈ సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో ఇల్లు నిర్మించుకునేందుకు 345 మంది లబ్ధిదారులు పేర్లు నమోదు చేసుకున్నారని ,137 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని, 56 మంది లబ్ధిదారులు కుపొజిషన్ సర్టిఫికెట్స్ రావాల్సి ఉందన్నారు. సమావేశంలో మండల విద్యాధికారి కె .శ్రీనివాసరావు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి మూడు, నాలుగు, ఐదు తరగతులకు విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో విలీనం చేస్తున్నట్లు చెప్పారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి పి .శిరీష మాట్లాడుతూ రైతులకు 80% శాతం సబ్సిడీపై డ్రోన్స్ ఇస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శిరీష కోరారు .సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తాసిల్దార్ ఐ. సునీత, జడ్పిటిసి అరుణకుమారి. పి ఆర్ ఏ ఈ గోవర్ధన్ రావు ,పరిపాలనాధికారి చంద్రమోహన్, విద్యుత్ ఏ ఈ వసంతరావు ,ఏపీఎం సురేష్ ,డిప్యూటీ ఎంపీడీవో కే .జవహర్లాల్ నెహ్రూ, వైస్ ఎంపీపీ సాయి చైతన్య ,ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శి కే. వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ




దుగ్గిరాల, మేజర్ న్యూస్ .ప్రపంచ మలేరియా దినోత్సవమును పురస్కరించుకుని దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు .ఈ ర్యాలీలో పి పీహెచ్సీ సి వైద్యాధికారి డాక్టర్. ఇందిరా మాట్లాడుతూ మలేరియా పై అవగాహన కల్పించి, మలేరియా నిర్మూల.నే లక్ష్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 20 .27 నాటికి మలేరియా కేసుల సంఖ్యను జీరోకి తేవాలని 20. 30 నాటికి భారతదేశాన్ని మలేరియా రహిత భారతదేశం గా చేయాలనే ప్రభుత్వ లక్ష్యంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ప్రజలు దోమల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ ఆరోగ్య అధికారి ఎస్. జానమ్మ ,హెల్త్ ఎడ్యుకేటర్ వి. సుబ్బారావు, హెల్త్ సూపర్వైజర్ , ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో వాడవాడలా మేడే నిర్వహించాలి

**మంగళగిరి,మేజర్ న్యూస్:**

కార్మికుల దినోత్సవం మేడే మే ఒకటో తేదీన మంగళగిరిలో వాడవాడల మేడే నిర్వహించాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో సిఐటియు విస్తృత సమావేశం సిఐటియు నాయకులు వై కమలాకర్ అధ్యక్షతన జరిగింది. చెంగయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం వచ్చినప్పుడు నుండి కార్మిక హక్కులను కాలరాసే విధానాలను, చట్టాలను తీసుకువచ్చారని విమర్శించారు. రానున్న కాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను కార్మికులు సంఘటితంగా ఉండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు వి వి జవహర్లాల్ మాట్లాడుతూ కార్మికులు వివిధ రకాల శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సిఐటియు సీనియర్ నాయకులు జె వి రాఘవులు మాట్లాడుతూ మంగళగిరిలో అన్ని కార్మిక ప్రాంతాలలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. సిఐటియు పట్టణ కార్యదర్శి ఏం బాలాజీ, సిఐటియు రూరల్ కార్యదర్శి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## సత్వర సమస్యలను పరిష్కారమే ప్రజావేదిక లక్ష్యం కన్నా.

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

పట్టణంలోని కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొని ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్వర సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రజావేదిక పనిచేస్తుందన్నారు. ప్రజలు, తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు ఎమ్మెల్యే కన్నా కు అందించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందు బాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు నా దృష్టికి గృహ, పెన్షన్, వైద్యం, పలు సమస్యలు తీసుకొచ్చారని, ఆ సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అందరి సమస్యలను పరిష్కరిస్తామని, ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణం లోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు శుభమస్తు కల్యాణ వేదిక మ్యారేజ్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి వార్షికోత్సవ వేడుకల్లో కన్నా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం..

సత్తెనపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని రెంటపాళ్ల- డిడి పాలెం మధ్యలో ఘోర రోడ్డు ప్రమాదం గురువారం రాత్రి జరిగింది. ఈ ప్రమాదంలో బైక్ మీద వెళుతున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.వివరాల్లో కి వెళితే... సత్తెనపల్లి మండలం, గుడిపూడి గ్రామానికి చెందిన చట్టు మహేష్ (24) క్రోసూరు బ్రాంచ్ బజాజ్ ఫైనాన్స్ లోన్ మేనేజర్ గా పనిచేయుచున్నాడు. గురువారం తన పుట్టినరోజు కావడంతో త్వరగా ఇంటికి వెళ్లడానికి బయలుదేరి వస్తుండగా రెంటపాళ్ళ- డిడి పాలెం గ్రామాల మధ్యలో ఎదురుగా వస్తున్న పాలవాహన%శీ% ఢీకొంది. ఈ ఘటనలో చట్టు మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. పాల వాహనం డ్రైవర్ పరారీ లో ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ పోలీస్ స్టేషన్ వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. మహేష్ మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు సాంబశివరావు, పద్మ బోరున విలపించారు. వీరికి ఇద్దరు అబ్బాయిలు. చనిపోయిన మహేష్ రెండో కుమారుడని గ్రామస్తులు పేర్కొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేద్దాం- టీడీపీ నాయకులు



**తెనాలి, మేజర్ న్యూస్**

ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడమే గ్రీవెన్స్ ముఖ్య ఉద్దేశమని అని టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి ఖుద్దూస్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచనలతో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి పలు అర్జీలు స్వీకరించారు. త్వరిత గతిన సమస్యలు పరిష్కారం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

## రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పై ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని సిపిఎం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ చెప్పారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉండి నియోజకవర్గ పరిధిలోని పాలకోడేరు గ్రామంలో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇండ్లను అన్యాయంగా రఘురామ కృష్ణంరాజు కూల్చి వేసింది కాకుండా..ప్రజలపక్షాన నిలబడి నిరాశ్రయులైన ప్రజలకు న్యాయం చేయాలని పోరాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రఘురామక్రిష్ణం రాజు ని వెంటనే ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పేదలను హింసించే రఘురామకృష్ణంరాజుకి పేద ప్రజల కోసం ప్రాణలర్పిస్తున్న సిపిఎం ని విమర్శించే హక్కు లేదన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ఎక్కడ ,పదవులు కోసం రోజుకొక పార్టీ కండువాను మార్చే మీరెక్కడ, బ్యాంకులకు వందల కోట్లు ఎగ్గొట్టి ఆ డబ్బుతో విలాస జీవితం గడుపుతున్న మీరా కమ్యూనిస్టులను విమర్శించేది అని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పై రఘురామకృష్ణం రాజు చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 'మలేరియా అంతం మనతోనే' పోస్టర్ ఆవిష్కరణ



**గుంటూరు వైద్యం, మేజర్ న్యూస్ :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా "మలేరియా అంతం మనతోనే" అంశంతో రూపొందించిన ప్రచార పోస్టర్లు, బ్యానర్లు, వడదెబ్బపై ప్రజలకు అవగాహన నిమిత్తం రూపొందించిన పాంప్లెట్లను శుక్రవారం కలక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే విజయలక్ష్మి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎ శ్రావణ్ బాబు, డాక్టర్ సి. హెచ్. రత్న మన్మోహన్ డాక్టర్ రోహిణి రత్నశ్రీ, సుబ్బరాయణం, జిల్లా మలేరియా అధికారి, వైద్య ఆరోగ్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన కుటుంబాలకు సంతాపం తెలియజేసిన న్యాయవాదులు



**వినుకొండ మేనేజర్ న్యూస్ :** వినుకొండ న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లోనే పెహల్గాం లో జరిగిన ఉగ్రముకల దాడి నీ ఖండిస్తూ మరియు మృతుల కుటుంబాలకు న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ ఈ యొక్క దాడి చాలా హేయమైన చర్య అని, ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతోటి ఖండించాలని కోరారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల పైన ఉందని తెలియజేశారు. ఈ దాడులు మతాల మధ్య చిచ్చు పెట్టి దేశ సమగ్రతను దెబ్బ కొట్టే లక్ష్యంతోనే ఈ దాడులు జరుగుతున్నాయని మనం అందరం అప్రమత్తంగా ఐకమత్యంగా సహనంతో ఉండాలని న్యాయవాదులు తెలియజేశారు. ప్రభుత్వం కూడా దీని మీద చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లొ న్యాయవాద సంఘం ప్రెసిడెంట్ ఎం శ్రీనివాసులు, సెక్రెటరీ పి గౌస్ మొహిద్దీన్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ పివి రమణారెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎన్ శేఖర్ బాబు, ట్రెజరర్ బి శివ శంకర్ బాబు, సీనియర్ న్యాయవాదులు సిహెచ్ వెంకీ రెడ్డి, పి జె లుకా, ఎన్ రామకోటేశ్వరరావు, పి సైదారావు, సిహెచ్‌ఎల్‌ఎన్ మూర్తి, టి హనుమంతరావు, ఏ జి పి ఎం జ్ఞానేశ్వర రావు, వై శ్రీనివాసరావు, బి శ్రీనివాసులు, కేఎస్‌ఎంవి నాయుడు, ఎస్కే సిద్దయ్య,జె తిరుపతిరావు, ఆరె సామ్రాజ్యం, రెడ్డి నాగ పద్మ, ఎం చంద్రమోహన్, ఎంవి అప్పారావు, బి రామ్మోహన్ రావు, నక్క రమణారావు, గోపా నాయక్, ఎన్ రామాంజనేయులు, శ్రీనివాసులు, ఎం సీతారామాంజనేయులు, టి శంకర్ రావు,డి విజయ్, సాంబశివ నాయక్, ఆర్ బాబు తదితర జూనియర్ న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు ఈ కార్యక్రమంలో పాల్గొని మృతి చెందిన కుటుంబాలకు సంఘం ఆధ్వర్యంలో సంతాపం తెలియజేశారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777


## ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "చెక్ బిపి - స్టాప్ స్ట్రోక్" కార్యక్రమం ప్రారంభం






- ప్రతి ఏడాది 18 లక్షల మందికి పైగా స్ట్రోక్ తో బాధపడుతున్నారు
- ఐఎస్‌ఏ అధ్యక్షురాలు డాక్టర్ పి. విజయ
- ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణ బాబు

**గుంటూరు మేజర్ న్యూస్ :** ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ (ఐఎస్ ఏ), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న "చెక్ బి.పి – స్టాప్ స్ట్రోక్" అవగాహన కార్యక్రమం శుక్రవారం భారతీయ విద్యా భవన్, గుంటూరు ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణ బాబు ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కృష్ణ బాబు మాట్లాడుతూ "ఇలాంటి ఆవిష్కరణాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయం. డాక్టర్ విజయ ఐఎస్ ఏ అధ్యక్షురాలిగా సేవలు అందించడం గర్వకారణం. హై బ్లడ్ ప్రెషర్ వంటి ప్రమాదకర కారకాలను ప్రజలకు తెలియజెప్పడం, అదుపు చేయడం ద్వారా బ్రెయిన్ స్ట్రోక్, మాత్రమే కాకుండా పీవీడీ ,గుండె పోటు , మూత్రపిండాల వైఫల్యం వంటి అనేక రోగాలను ముందుగానే నివారించవచ్చు అని అన్నారు. ఐఎస్‌ఎ అధ్యక్షురాలు డాక్టర్ విజయ "హైపర్ టెన్షన్, స్ట్రోక్" అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఆమె వివరించగా, "భారతదేశంలో ప్రతి నిమిషం ముగ్గురికి బ్రెయిన్ స్ట్రోక్ వస్తోంది. ప్రతి ఏడాది 18 లక్షల మందికి పైగా స్ట్రోక్ తో బాధపడుతున్నారు, అందులో 25 శాతం మంది వయసు 40 సంవత్సరాల లోపే ఉన్నవారే..! అవగాహన నియంత్రణ ద్వారా 80శాతం వరకు స్ట్రోక్లు నివారించవచ్చు." హై బీపీ అనేది మౌన వ్యాధి (సైలెంట్ కిల్లర్) అని, చాలామంది వారికి ఉన్నదే తెలియకుండా పక్షవాతం వంటి సమస్యలు వచ్చిన తర్వాతే తెలుసుకుంటున్నారని చెప్పారు. "18 సంవత్సరాలు పైబడినవారు బీపీని కనీసం ఒకసారి చూపించుకోవాలి , ఎక్కువగా ఉంటే చికిత్స చేయించుకోవాలి. బీపీని గుర్తించి నియంత్రిస్తే 50 శాతం బ్రెయిన్ స్ట్రోక్లు తట్టుకోవచ్చు," అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల్లో, దేశ వ్యాప్తంగా విస్తరించనున్నట్లు ఐఎస్ ఎ కార్యదర్శి డాక్టర్ అర్వింద్ శర్మ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉచిత బీపీ పరీక్షలు వేదిక వద్ద ప్రారంభించి గుంటూరులోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జిజి హెచ్), లాయర్ల అసోసియేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డ్రగ్ హోల్సేల్, రిటైల్ అసోసియేషన్లు, ఎస్ హెచ్ ఓ, మల్లినేని ఇంజనీరింగ్ కాలేజీ, ప్రజా వేదిక వంటి ప్రదేశాలలో నిర్వహించారు. మొబైల్ బీపీ బస్సును ఎం.టి. కృష్ణబాబు జెండా ఊపి ప్రారంభించారు. "ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి), కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం (సి హెచ్ సి), ప్రభుత్వ హాస్పిటల్స్లో ఉచిత బీపీ మందులు అందిస్తోంది." అని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఐ ఎస్ ఎ ప్రెసిడెంట్ డాక్టర్ విజయతో పాటు గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి , జి జి హెచ్ సూపరెంటిన్డెట్ డాక్టర్ రమణ యశస్వి, జి జి హెచ్ న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ అరుణ, న్యూరాలజిస్ట్ భార్గవి, డాక్టర్ బిందు నర్మదలతో కలిసి చెక్ బీపీ %-% స్టాప్ స్ట్రోక్ క్యాంప్ ను ప్రారంభించి అవగాహన సదస్సు నిర్వహించారు.గుంటూరు నగర వ్యప్తముగా వివిధ ప్రాంతములలో నిర్వహించిన చెక్ బీపీ %-% స్టాప్ స్ట్రోక్ కార్యక్రమములో 1000 మందికి పైగా బీపీ చెక్ చేసి జాగ్రతలు తెలిపారు. డా. విజయలక్ష్మి (డి ఎం హెచ్ ఓ గుంటూరు), పి. రామచంద్ర రాజు (రెడ్ క్రాస్ ట్రెజరర్, ఏపీ స్టేట్ బ్రాంచ్), రవి వడ్లమాని (రిజియన్ 3150, రోటరీ ఇంటర్నేషనల్) జి. సుబ్బారావు (రోటరీ క్లబ్ అధ్యక్షుడు), గుంటూరు ప్రముఖ న్యూరాలజిస్టులు: ప్రొఫెసర్ డా. సందరాచారి, డా. తారక్నాథ్, డా. శ్రీనివాసరావు, డా. కుమారవేలు, డా. వీరమ్మ, డా. అరుణ, డా. శివరామకృష్ణ, డా. హారీత, డా. అంజనేయులు, డా. నవీన్, డా. భార్గవి, డా. ఉషాకిరణ్, డా. రామచంద్ర, డా. బాలకృష్ణ, డా. రేష్మా, డా. పద్మావతి, ఐ ఎం ఎ గుంటూరు అధ్యక్షుడు డా. సుబ్బరాయుడు, కార్యదర్శి డా. సాయికృష్ణ , అనేక మంది వాలంటీర్లు, సాధారణ ప్రజానికం కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఐఎస్ ఎ అధ్యక్షురాలు డా. విజయ మాట్లాడుతూ అందరూ బిపి చెక్ చేసుకోండి %-% మెదడును కాపాడండి అనే సందేశాన్ని అన్ని వర్గాల మీడియా సహకారంతో ప్రజల మధ్య విస్తృతంగా పంచుకోవాలని కోరారు.

## కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలం నకరికల్లు గ్రామంలో పేదింటి మహిళల స్వయం ఉపాధికై ఉచిత కుట్టు మిషన్ల (టైలరింగ్) ట్రైనింగ్స్ సెంటర్‌ను ప్రారంభించిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎడ్ల పోటీలకు వచ్చిన వారికి ఉచిత భోజనం ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే మక్కెన



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ మండలం మద మంచిపాటి వీరాంజనేయస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న ఒంగోలు జాతిఎడ్ల పందేములకు వచ్చు రైతు సోదరులకు ఉచిత భోజనవసతి ఏర్పాటు చేసిన మక్కెన చిన రామయ్య జ్ఞాపకార్థం వీరి కుమారుడు వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు.


